క్లుప్తంగా

పల్లె పల్లెకు వైఎస్సార్‌టీపీ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న షర్మిల

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో ఈ నెల 10 నుంచి వంద రోజుల పాటు పల్లె పల్లెకు వైఎస్సార్‌టీపీ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న తెలిపారు. పల్లె పల్లెకు వైఎస్సార్‌టీపీ, గడప గడపకు ఏపూరి పోస్టర్లను గురువారం హైదరాబాద్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపూరి సోమన్న మాట్లాడుతూ వంద రోజుల పాటు గడప గడపకు వైఎస్సార్‌టీపీ పేరుతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో పార్టీ పటిష్టతకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి ఉన్నారు.

గీత కార్మికులు నామినీ ఆధార్ జిరాక్స్ అందజేయాలి

భానుపురి : సూర్యాపేట పట్టణ పరిధిలోని గీత కార్మికులు వారి నామినీ ఆధార్ జిరాక్సులను సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలోని గీతా భవన్‌లో శుక్రవారం (నేడు) అందజేయాలని సూర్యాపేట కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు గునగంటి కృష్ణ గౌడ్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల శ్రేయస్సు కోసం గీతన్న బీమా పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీనికి గాను ప్రతి గీత కార్మికులు వారి నామినీ ఆధార్ కార్డు జిరాక్స్, సొసైటీ గుర్తింపు కార్డు నంబరు, సెల్ నంబరు అందజేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 9290666710ను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఉద్యమంలో క్రైస్తవ సంఘాల పాత్ర కీలకం



మాట్లాడుతున్న క్రైస్తవ సంఘ మహిళలు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రైస్తవ సంఘాలు కూడా ప్రత్యేక పాత్ర పోషించాయని సూర్యాపేట క్రిస్టియన్ మైనార్టీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పి.స్వరూప రాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక క్రైస్ట్ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకురాళ్లు కొత్తపల్లి ఫిబీ, కె.సరిత, గ్రేస్, మీసాల సంధ్య రాణి, ఎస్తర్, సుజానా, ఏకీలమ్మ, షాబా కావ్య, విశ్వశాంతి, క్రైస్తవ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల వెంకన్న తండ్రి గుండాల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గురువారం మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోడూరు పాఠశాలలో శ్రమదానం



శ్రమదానం చేస్తున్న యువకులు

అర్వపల్లి : కోడూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం యువకులు శ్రమదానం చేశారు. శనివారం నుంచి బడిబాట, ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణ, గదులను శుభ్రం చేయించారు. పాఠశాలలోని చెత్త, వ్యర్థాలను తొలగించి వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ మాట్లాడారు. బడిబాట కార్యక్రమాన్ని గ్రామస్తులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భోజనశాల పనులు ప్రారంభం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో దాతల సహకారంతో నిర్మించనున్న భోజనశాల నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, బుస్సా మహేష్, పసుపులేటి భిక్షం, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సద్దుల చెరువుకు అంతర్జాతీయ సొబగులు

● మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట : సద్దుల చెరువును పరిశీలిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



చివ్వెంల : బి.చందుపట్లలో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న మంత్రి

సూర్యాపేట : పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ప్రఖ్యాత డిజైనర్లతో ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయని ఆయన వెల్లడించారు. గురువారం ఉదయం రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఎండీ మనోహర్, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డితో కలిసి ఆయన సద్దుల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మినీట్యాంక్ బండ్‌లో పర్యాటకుల విహారం కోసం త్వరలో బోట్ షికారును ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే టూరిజం బోట్‌లు మినీ ట్యాంక్ బండ్‌కు చేరుకున్నాయన్నారు. అంతే గాకుండా ట్యాంక్‌బండ్ మధ్యలో పుట్టిన రోజు, పెళ్లి రోజు వంటి శుభకార్యాల ఏర్పాటు కోసం మినీక్రుయిజ్ షిప్ ఫైబర్ జెట్‌లను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. వాకర్స్ కోసం మెడిటేషన్ కేంద్రంతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిన్నారుల కోసం సృజనాత్మకతకు అద్దం పట్టే రీతిలో క్రీడా కేంద్రాలు, విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై ముఖద్వారనిర్మాణాలు చేపట్టబోతున్నట్లు మంత్రి జగదీశ్‌రెడ్డి వివరించారు.

చివ్వెంల : ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. గ్రామ దేవతకు ప్రతినిధి బొడ్రాయి అన్నారు. గ్రామాల్లో ప్రజలంతా ఐకమత్యంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

పెన్‌పహాడ్ : దూపహాడ్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి పరమేశ్వర దుర్గాభవాని ఆలయంలో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.



పెన్‌పహాడ్ : దూపహాడ్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి



పెన్‌పహాడ్ : పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదనచారి, తదితరులు

పురోహితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ విగ్రహాలు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ పూర్తి చేశారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి..

ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ మధుసూదనచారి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. దూపహాడ్ ఆలయంలోని వేడుకల్లో వారు వేర్వేరుగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు, ఖమ్మం జెడ్పీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు సాధిద్దాం

భానుపురి : తెలంగాణ ఉద్యమ అమరవీరుల ఆశయాలు సాధిద్దామని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షుడు మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు. జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ అమరుల స్మృతి దీపం, కాగడాల ప్రదర్శనలో పాల్గొని మాట్లాడారు. అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించినప్పటికీ వారి ఆకాంక్షలను నెరవేర్చుటలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు బంధన్ నాయక్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ సింగ్ కుమార్, లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్ వీరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తంబాలపల్లి శ్రీనివాస్, యువజన సమితి నాయకులు శుభ శ్రీనివాస్, యాకుబ్ రెడ్డి, సుమన్ నాయక్, మురళి, హరీష్, సతీశ్ తదితరుల పాల్గొన్నారు.

3నుంచి బడిబాట

అర్వపల్లి : 3 నుంచి 17వ తేదీ వరకు జరిగే ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఈఓ బాలునాయక్ కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు గ్రామాల్లో తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించాలని, వారిని పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన బడిబాట ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలన్నారు.

ధాన్యం డబ్బులు చెల్లించడంలో విఫలం



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : వడ్ల కాంటా వేసి రోజులు గడుస్తున్నప్పటికీ రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటా కాకపోవడంతో రైతులు నెలల తరబడి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. చివరకు కాంటా అయ్యి ఇరవై రోజులు అవుతున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదన్నారు. రైతుబంధు ఇస్తున్నామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి డబ్బులు ఇవ్వలేని దీనస్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, కర్నాటి కిషన్, చలమళ్ల నర్సింహ, పోకల వెంకటేశ్వర్లు, చలిగంటి వీరేంద్ర, చెన్ను రమణారెడ్డి, గుర్వయ్య, సతీష్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజాపంథా ఆధ్వర్యంలో దీక్షా దివస్

దురాజ్‌పల్లి : తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని శుక్రవారం నుంచి ఈ నెల 12 వరకు తెలంగాణ చౌరస్తా వద్ద ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలని పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తూ సంబరాలు చేస్తోందని అన్నారు. ఏమి సాధించారో ఎవరికి అర్థం కాని పరిస్థితుల్లో సంబరాలు జరుపుకొని సంతోషపడాలని బీఆర్‌ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇకనైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల ఆకాంక్షల మేరకు నిర్వహిస్తున్న దీక్షా దివస్‌ను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి, పీవైఎల్ నాయకులు వీరబాబు, నవీన్ రెడ్డి, మల్లారెడ్డి, శైలజ పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న కొత్తపల్లి రేణుక

తుంగతుర్తి : ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు జరిగే తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, పేర్ల నాగయ్యలు కోరారు. గురువారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు వేర్పుల కర్ణాకర్, రోశయ్య, సుగుణమ్మ, భద్రమ్మ, పరశురాములు, వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

అర్వపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ కోరారు. గురువారం ఉత్సవాల నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం గడిచిన తొమ్మిదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. నేటి నుంచి ఈ నెల 22వరకు చేపట్టే దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ప్రజలను, రైతులను ఉత్సవాల్లో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ పెంటయ్య, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ కె. ఉమేష్, ఏఓ శశిధర్‌రెడ్డి, ఎంపీఓ ఉపేందర్‌రావు, ఎంఈఓ బాలునాయక్, ఏపీఓ ఉపేందర్, ఏపీఎం మల్లేష్, ఏఈఈలు హరిస్వరూప్, మహేష్, శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సగం మంది ప్రజాప్రతినిధుల గైర్హాజరు..

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలను నిర్వహించ తలపెట్టింది. అయితే ఈ ఉత్సవాల నిర్వహణకై నిర్వహించిన సన్నాహక సమావేశానికి మండలంలో 17 మంది సర్పంచ్‌లు ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. ఒక్క ఎంపీటీసీ మాత్రమే సమావేశానికి వచ్చారు.

అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి

నూతనకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరై విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి ఈ నెల 22వరకు ప్రభుత్వం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత కోరారు. గురువారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దూపటి అంజలి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, ఎంపీఓ మారయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మన్నె రేణుక



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత

మద్దిరాల : జూన్ 2నుంచి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సరోజ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, ఆకుల ఉప్పలయ్యగౌడ్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

నేడు మండల కేంద్రంలో జరిగే రాష్ట్ర అవతరణ వేడుకలను బీఆర్‌ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఊరూరా పండుగ వాతావరణంలో ఈ ఆవతరణ వేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గుడ్ల వెంకన్న, ఆకుల ఉప్పలయ్యగౌడ్, వడ్డాణం మధుసూదన్, పాతూరి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా నిర్వహించాలి

నాగారం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ గత 9ఏళ్ల నుంచి అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎస్ఐ జి.ముత్తయ్య, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఏఓ గణేష్, ఏపీఓ రవి, పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్యగౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

2నుంచి 22 వరకు ఉత్సవాలు

తుంగతుర్తి : ఈనెల 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీంసింగ్, డాక్టర్ నాగునాయక్, ఉద్యానశాఖ అధికారి స్రవంతి, ఏఓ బాలక్రిష్ణ, ఎంఈఓ బోయిని లింగయ్య, గుండగాని రాములుగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో మాట్లాడుతున్న ఎంపీపీ మణి



మద్దిరాల : మాట్లాడుతున్న ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర



నూతనకల్ : మాట్లాడుతున్న తహసీల్దార్

మంచినీటి సమస్య పరిష్కరించాలని వినతి



సర్పంచ్‌కి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు గ్రామంలోని బస్టాండ్ ఏరియాతో పాటు మెయిన్ రోడ్డులో కొద్ది రోజులుగా తలెత్తుతున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ తంగేళ్ల వీరారెడ్డికి పలువురు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రోడ్డు విస్తరణ సమయంలో కొత్త లైన్లు వేసినప్పటికీ వాటి ద్వారా నీటిని ఇవ్వడం లేదన్నారు. వేసవికాలం కావడంతో మంచినీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుండ్ల లింగయ్య, పందిరి మాధవరెడ్డి, పోలిశెట్టి విష్ణు, పగిడి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిశోర్‌ను బర్తరఫ్ చేయాలి

భానుపురి : మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ను బీఆర్‌ఎస్ నుంచి బహిష్కరించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ డిమాండ్ చేశారు. జూన్ 30న జరిగే 'చలో హైదరాబాద్' కార్యక్రమం కరపత్రాలను గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జూన్ 30న జరిగే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ కోసం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబు మాదిగ, నాయకులు అంబేద్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు పాల్వాయి పరశురాంమాదిగ, పల్లేటి లక్ష్మణ్‌మాదిగ, కనుకు జానయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చలకూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొజ్జ పరశురాములు మాదిగ, పట్టణ అధ్యక్షుడు ఏర్పుల సాయి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి సూరయ్య, దుబ్బ రమేష్, వెంకన్న, నరేష్, రమేష్, సురేష్ బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

సుందరీకరణ కాదు.. పేదల సంక్షేమం ముఖ్యం

భానుపురి : సుందరీకరణ కాదు.. పేదల సంక్షేమం ముఖ్యమని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. జూన్ 4నుంచి సూర్యాపేటలో నిర్వహించే టీజేఎస్ ప్లీనరీ సందర్భంగా గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు తెలంగాణలోని సహజ వనరులను దోచుకున్నారని విమర్శించారు. సూర్యాపేట పట్టణంలో సుందరీకరణ పేరుతో కోట్లాది రూపాయలు వృథా చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నారబోయిన కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మార్జున్

గీత కార్మికుడికి ఆర్థికసాయం

నూతనకల్ : తాటిచెట్టు పైనుంచి పడి చికిత్స పొందుతున్న గీతాకార్మికుడికి ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి గురువారం ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని పెద నెమిల గ్రామానికి చెందిన గొడిశాల రాజమల్లు ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి పడి గాయాలయ్యాయి. దీంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడిని ఎంపీటీసీ పరామర్శించి రూ.5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్వరం మల్లికార్జున్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చివ్వెంల : వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని భారత వికలాంగ హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ అన్నారు. గురువారం గుంపుల గ్రామంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మునుగోడు ఎన్నికల్లో వికలాంగుల ఓట్లతోనే బీఆర్‌ఎస్ గెలిచిందన్నారు. సీఎం కేసీఆర్ వికలాంగుల సమస్యలపై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. లేకుంటే కర్ణాటకలో బీజేపీకి పట్టిన గతే తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు పడుతుందన్నారు. రాష్ట్రంలో 5 శాతం వికలాంగ ఓట్లు ఉన్నాయన్నారు. వికలాంగ సంఘాలతో సీఎం నేరుగా చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొల్లూరి ఈద్దయ్యబాబు, మున్న మధుయాదవ్, విజయ్, పావని, నాగయ్య, పద్మ, నర్సమ్మ, కాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిద్దె రాజేష్

స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మునగాల : మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ దస్తగిరి, కోల ఆంజనేయులు మాట్లాడారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి స్థలం మంజూరుకు ప్రయత్నిస్తానని చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పనస పెద్ద శ్రీను, జానీపాషా, అయ్యన్న, షబ్బీరు, సాంపంగు రేణుక, వీరబాబు, ఎల్లయ్య, రాజు, బాల ఉపేందర్ పాల్గొన్నారు.

లక్ష్మణ్‌నాయక్ మృతి తీరనిలోటు



నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఎం నాయకులు

అర్వపల్లి : సీపీఎం సీనియర్ నాయకుడు లక్ష్మణ్‌నాయక్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ ఆవాసం పడమటి తండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పీపీఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, బ్రాహ్మణసేవా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి రాంబాబు అయ్యంగార్, మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్ర శ్రీనివాస్, మండల కార్యదర్శులు వజ్జె శ్రీనివాస్, కడియం కుమార్, నాయకులు ఎల్లంల అవిలయ్య, శిగ వెంకన్న తదితరులు ఉన్నారు.

5న కలెక్టరేట్ ముట్టడి

నడిగూడెం : ఉపాధి హామీ పథకం రక్షణ కోసం ఈ నెల 5న నిర్వహించ తలపెట్టిన జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం బృందావనపురంలో ఉపాధి కూలీల సమావేశంలో మాట్లాడారు. ఉపాధి పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సోంపంగు జానయ్య, కాసాని కిషోర్, అనంతుల మురళి, లింగస్వామి, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేయాలి

కోదాడరూరల్ : ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో ఒక అర ఎకరంలో వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ప్రకృతి వ్యవసాయం చేయాలని సామాజిక కార్యకర్త గోపయ్య కోరారు. గురువారం దొరకుంట, చిమిర్యాల, మంగళితండా, నల్లబండగూడెం, రెడ్లకుంట, కూచిపూడి తండా, గణపవరం, తొగర్రాయి గ్రామాల్లో రైతు చైతన్య యాత్ర నిర్వహించి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు వాడకుండా సహజసిద్ధమైన వ్యవసాయం చేయాలని కోరారు.